తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
16 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 42
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# నేరుగా రైతుల ఖాతాల్లోకే

## రైతు రుణమాఫీకి మార్గదర్శకాలు విడుదల

## రేషన్ కార్డు ఆధారంగా రైతుల గుర్తింపు



**తరంగాలు-హైదరాబాద్,**

పంటల రుణమాఫీకి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ స్పష్టం చేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకు తీసుకున్న పంట రుణాల బకాయిలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందని, రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రామాణికమని తెలిపింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ ఏర్పాటు చేయనున్నారు. రుణమాఫీ నగదు నేరుగా లబ్దిదారుల రుణఖాతాల్లోనే జమకానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్ము



-మిగతా 2 లో




## ఎగువసభలో తగ్గిన బిజెపి బలం

- రాజ్యసభలో 20 స్థానాలు ఖాళీ
- ఈ యేడే ఎన్నికల నిర్వహణ

**తరంగాలు-న్యూఢిల్లీ,**

ప్రస్తుతానికి రాజ్యసభలో మొత్తం 20 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 11 మంది ఎన్నికైన సభ్యుల స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాలకు ఈ ఏడాదే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. వీటిలో మహారాష్ట్ర, అసోం, బీహార్‌లలో 2, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, త్రిపురలలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలోని కూటమి అసోం, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపురలలో 7 సీట్లు గెలిచే అవకాశం ఉంది. ఇక మహారాష్ట్రలోనూ రెండు స్థానాలు గెలిచే ఛాన్స్ ఉంది. ఈ ఏడు స్థానాలు, నామినేటెడ్ సభ్యులకు తోడు వైసీపీ మద్దతు ఇస్తే ఎన్డీయే కూటమి బిల్లులను గట్టెక్కించుకోగలుగుతుంది. ప్రస్తుత రాజ్యసభలో మొత్తం సభ్యుల సంఖ్య 225గా ఉంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బలం

-మిగతా 2 లో



## రామసేతు వంతెన కాల్పనికం కాదు

- అది నిజమైన సేతువే ..నిర్ధారించిన ఇస్రో

**శ్రీహరికోట,** భారత్, శ్రీలంకల మధ్య రామసేతు వంతెన కాల్పనికం కాదని, నిజమేనని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తెలిపింది. ఇస్రో శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన ఐస్‌శాట్ 2 డేటాను వినియోగించి తమిళనాడు లోని ఈ వంతెనకు

-మిగతా 2 లో

# స్థానిక ఎన్నికలపై సీఎం రేవంత్ దృష్టి





- బిసి రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ
- సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష



**తరంగాలు-హైదరాబాద్,**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు సీఎం రేవంత్‌కు వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందని,

-మిగతా 2 లో




## సచివాలయ ముట్టడికి యత్నించిన బిసి జనసభ

- సచివాయంలోకి చొచ్చుకుని పోయే యత్నం
- రాజారాం యాదవ్ తదితరుల అరెస్ట్
- అరెస్టులను ఖండించిన కెటిఆర్

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణ సెక్రటేరియట్ వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయడం సహా, బీసీ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో బీసీ జనసభ నాయకులు, నిరుద్యోగులు సచివాలయం వద్దకు చేరుకుని

-మిగతా 2 లో



## మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు


- ఉప్పొంగుతున్న హుస్సేన్‌సాగర్
- ఒక్కరోజు వర్షానికే నిండుకుండలా సాగరం

**తరంగాలు-హైదరాబాద్,**

ఆదివారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హుస్సేన్‌సాగర్ జలాశయం పూర్తి

-మిగతా 2 లో

## ప్రజాస్వామ్యానికి గంతలు కట్టి కొల్లగొట్టారు



- గనలును దోచేశారు..భూములను లాగేశారు
- ఫేక్ డాక్యుమెంట్లతో అడ్డంగా దోచుకున్నారు
- గనుల శాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు

**తరంగాలు-అమరావతి,**

సహజ వనరులైన భూములు, గనులు, అటవీ సంపదపై కూటమి ప్రభుత్వం సోమవారం శ్వేతపత్రం విడుదల చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యానికి గంతలు కట్టి ఆఫీసుల పేరుతో కొట్టేశారన్నారు. చివరకు ల్యాండ్‌ను ఎవ్వరిని అడగకుండా దోచేసేందుకు ఓ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ తెచ్చారని మండిపడ్డారు. గనులశాఖపై సిఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. విశాఖపట్నంలో ఇచ్చిన రామానాయుడు స్టూడియోను రెసిడెన్సియల్

-మిగతా 2 లో

# రామసేతు వంతెన కాల్పనికం కాదు

(మొదటి తరువాయి)

సంబంధించిన మ్యాప్‌ను విడుదల చేశారు. భారత్, శ్రీలంక మధ్య ఉండే ఈ వంతెన పొడవు 29 కిమీ ఉండగా, ఎత్తు సముద్ర గర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్టు నిర్ధారించారు. ఈ వంతెన తమిళనాడులోని రామేశ్వరం ద్వీపం ఆగ్నేయ దిక్కులోని ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తలైమన్నార్ వాయువ్య దిశ వరకు విస్తరించి ఉంది. దీనిని సున్నపురాతితో నిర్మించినట్టు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగి ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# సచివాలయ ముట్టడికి యత్నించిన బిసి జనసభ

(మొదటి తరువాయి)

ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా ఆందోళన కారులను అరెస్ట్ చేసి డీసీఎం వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరుద్యోగుల సెక్రటేరియట్ ముట్టడి పిలుపులో భాగంగా బీసీ జనసభ కార్యకర్తలు సచివాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. ఈ క్రమంలో నిరుద్యోగలు, జనసభ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన బీసీ జనసభ కార్యకర్తలను పోలీసులు పట్టుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ సహా కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో డీఎస్సీని వాయిదా వేయాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. డీఎస్సీని వాయిదావేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్-1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో నిరుద్యోగులు, ఉద్యోగార్థులు రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సెక్రెటేరియట్ పోలీసుల వలయంలోకి వెళ్లింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరానున్న నేపథ్యంలో సచివాలయం వద్ద భారీగా పోలీసులును మోహరించారు. బాహుబలి బారికేడ్లు, ఇనుపకంచెలు, వాటర్ క్యాన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి సచివాలయ ముట్టడికి తరలివస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు.

# మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

స్థాయి నీటిమట్టం 514 అడుగులు. ప్రస్తుతానికి నీటి మట్టం 513 అడుగులు దాటింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద నీరు మొత్తం హుస్సేన్‌సాగర్‌లో చేరుతోంది. కూకట్‌పల్లి, బంజార, బుల్కాపూర్ నాలాల నుంచి భారీగా వరద వస్తోంది. హుస్సేన్ సాగర్ 2 గేట్లు ఎత్తి వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నీటిమట్టం పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై జీహెచ్‌ఎంసీ అధికారులు పరిశీలన చేశారు. మళ్లీ రానున్న 24 గంటల్లో వర్షాలు కురిసే నేపథ్యంలో ముంపునకు గురయ్యే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలనూ జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. నైరుతి రుతుపవనాల కారణంగా ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. నేటి నుంచి ఐదు రోజుల పాటు తెలుగురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. నైరుతి రుతుపవనాలు బలపడటానికి తోడు.. అల్ప పీడన ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్షాలు ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు అంటే జులై 18 వరకు ఈ వర్షాలు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని కొన్ని జిల్లాలకు వర్ష సూచన చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలకు తోడు ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పింది. ఏపీకి భారీ వర్షసూచన చేసింది వాతావరణశాఖ. రాష్ట్రంలో అల్లూరి సీతరామరాజు, ఎన్టీఆర్, కృష్ణ, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను అమరావతి వాతావరణ శాఖ జారీ చేసింది. ఇక ఏపీలో మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నేడు, రేపు కోస్తా జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉండగా.. అలాగే, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

తెలంగాణాకు భారీ వర్ష సూచన

÷లంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా పశ్చిమ, నైరుతి దిశల నుండి ఎక్కువ స్థాయిలో గాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బలమైన నైరుతి రుతుపవనాలకు తోడు.. సముద్ర మట్టానికి 3.1కి.మీ. నుంచి 7.6 కి.మీ. మధ్యలో ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణశాఖ చెప్పింది. రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

# నేరుగా రైతుల ఖాతాల్లోకే

(మొదటి తరువాయి)

విడుదల చేస్తారు. ఎస్‌హెచ్‌జీ, జేఎల్‌జీ, ఆర్ఎంజీ, ఎల్ఈసీఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కారించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్ చూడొచ్చు. లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలిపింది. అన్ని వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకుల నుంచి రైతులు ఈ కాలంలో రుణాలు తీసుకుంటే వారికి కూడా రుణమాఫీ వర్తించనుంది. వ్యవసాయశాఖ కమిషనర్, సంచాలకులు (డీఓఏ) పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేస్తారు. హైదరాబాద్‌లో గల నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) ఈ పథకానికి భాగస్వామిగా ఉంటుంది. వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్ఐసీ కలిసి ఐటి పోర్టల్ నిర్వహిస్తారు. ఆ పోర్టల్‌లో ప్రతి రైతు కుటుంబానికి సంబంధించిన లోన్ అకౌంట్ డేటా సేకరణ, డేటా వాలిడేషన్, అర్హత మొత్తాన్ని నిర్ణయించడానికి సౌకర్యం ఉంటుంది. ఐటి పోర్టల్ ఆర్థికశాఖ నిర్వహించే ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌కి బిల్లులు సమర్పించడం, పథకానికి సంబంధించిన భాగస్వాములతో సమాచారం పంచుకోవడం, రైతులు ఇచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకమైన మాడ్యూల్స్ ఉంటాయి. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక అధికారిని బ్యాంకు నోడల్ అధికారిగా (బీఎస్) నియమిస్తారు. బ్యాంకు నోడల్ అధికారి బ్యాంకులకు వ్యవసాయశాఖ సంచాలకులు, ఎన్ఐసీ మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. బ్యాంక్ నోడల్ అధికారులు తమ సంబంధిత బ్యాంక్ యొక్క పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది.

# ఎగువసభలో తగ్గిన బిజెపి బలం

(మొదటి తరువాయి)

87గా ఉంది. కాంగ్రెస్‌కు 26, తృణమూల్ కాంగ్రెస్‌కు 13, ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే పార్టీలకు చెరో 10 మంది చొప్పున రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఇక ఎన్డీయే, ఇండియా కూటములలో లేని బీఆర్ఎస్ వద్ద నలుగురు, పలువురు స్వతంత్రులు ఉన్నారు. ఎన్డీయే పార్టీలైన టీడీపీ, జేడీయూలతో కలిసి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ బలం రాజ్యసభ లోనూ తగ్గింది. నామినేటెడ్ ఎంపీలైన రాకేశ్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్‌సింగ్, మహేశ్ జెఠ్మలానీల పదవీకాలం శనివారంతో పూర్తయింది. అధికార పార్టీ సలహా మేరకు ఈ నలుగురిని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. ఆ నలుగురు ప్రధాని మోదీ సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. శనివారంతో వీరి పదవీకాలం ముగిసిపోవడంతో రాజ్యసభలో బీజేపీ ఎంపీల సంఖ్యాబలం 86కి పడిపోయింది. పర్యవసానంగా మొత్తం 245 మంది సభ్యులు ఉన్న రాజ్యసభలో ఎన్డీయే కూటమి సంఖ్యాబలం 101కి పడిపోయింది. రాజ్యసభ మెజారిటీ మార్క్ 113 కంటే ఎన్డీయే ఎంపీల సంఖ్య ఇంకా తక్కువగానే ఉంది. ఎగువ సభలో సంఖ్యా బలం తగ్గడంతో అధికార ఎన్డీయే కూటమి బిల్లులను ఆమోదం కోసం ఇతర పార్టీలపై ఆధారపడాల్సి ఉంటుంది. తమిళనాడులోని అన్నాడీఎంకే, ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్‌సీపీ వంటి పార్టీలను ఆశ్రయించాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ వద్ద 11, అన్నాడీఎంకే వద్ద 4 మంది సభ్యులు ఉన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ-జనసేనతో బీజేపీ కలవడంతో వైసీపీ దూరమైనప్పటికీ మళ్లీ ఆ పార్టీని బీజేపీ సంప్రదించాల్సిన పరిస్థితి రావొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా వైసీపీ ఇదే పనిచేసింది. బీజేపీ ప్రభుత్వానికి అనేక బిల్లుల విషయంలో మద్దతు తెలిపింది. కాబట్టి మరోసారి బిల్లుల విషయంలో వైసీపీని బీజేపీ సంప్రదించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బీజేపీ కూడా గతంలో ఇదే విధంగా బీజేపీకి మద్దతు ఇచ్చింది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలోనే ఆ పార్టీ ఓడిపోయింది. కాబట్టి ఇప్పుడు బీజేపీకి బీజేడీ సభ్యులు మద్దతు ఇవ్వడం సందేహమేనని చెప్పాలి. బీజేడీ వద్ద 9 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలపై సీఎం రేవంత్ దృష్టి


(మొదటి తరువాయి)



అందుకు ఎంత సమయం తీసుకుంటారని సీఎం అధికారులను ప్రశ్నించారు. కర్ణాటకలో 2015 లో, బిహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కుల గణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కుల గణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్‌తో చర్చించాలని సూచించారు.

# ప్రజాస్వామ్యానికి గంతలు కట్టి కొల్లగొట్టారు

(మొదటి తరువాయి)



అని చూపించి కొట్టేయాలని చూశారన్నారు. చివరకు సుప్రీకోర్టుకు వెళ్లారన్నారు. హయగ్రీవ భూములు అప్పటి స్థానిక ఎంపీ, శారదాపీఠం, షాహీ హియరింగ్ కాలనీల పేరుతో కొట్టేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దస్పల్లా భూములు బలవంతంగా ట్విస్ట్ చేసి అక్కడ భూములు కొట్టేసి నిర్మాణాలు చేశారన్నారు. ఎంవీవీ, ఎంవీకే హౌసింగ్ పరుతో అసంబద్ధమైన ఒప్పందాలు చేసుకొని కొట్టేశారని ఆరోపించారు. ఒంగోలులో ఎన్నో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తే 77 మందిపై కేసులు పెట్టారన్నారు. ఇది ఇన్వెస్టిగేషన్‌లో ఉందని తెలిపారు. తివరుకు తిరుపతిలో సెటిల్మెంట్ ల్యాండ్‌లు, మఠం భూములను 22ఏ ఉపయోగించి కొట్టేశారన్నారు. ఎవ్వరి భూమి అయినా 22ఏ పెట్టి వీరు రిజిష్ట్రేషన్ చేయించుకొని మార్చేశారని తెలిపారు. 982ఎకరాలు పుంగనూరులో అరాచకంగా ఇచ్చేశార న్నారు. రైత్వారీ పట్టాలు ఇచ్చి ఇచ్చేశారని.... అది పెద్దిరెడ్డి నియోజకవర్గమని వెల్లడించారు. 10 వేల ఎకరాలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ భూములు ఎస్టైన్డ్ ల్యాండ్ పేరుతో లాగేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి లెక్కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయటపెడుతున్నారు. ఇందులో భాగంగానే శ్వేతపత్రాలను విడుదల చేస్తున్నారు. తాజాగా సహజ వనరులైన భూములు, గనులు, అటవీ సంపదపై విడుదల చేశారు. స్వయంగా సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ప్రభుత్వం అవినీతి ద్వారా సహజ వనరులు ఎలా దోచుకుంది..? పర్యవరణానికి ఎలాంటి ఇబ్బందులు గురించేసింది..? అనే విషయాలను పూసగుచ్చినట్లుగా వివరిస్తున్నారు. గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం సహజవనరులు దోపిడీ చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం అడవులను కూడా ధ్వంసం చేసిందని ఆరోపించారు. భూములు, ఖనిజాలు, అటవీ సంపద దోపిడీ జరిగిందని, వైసీపీ ప్రభుత్వం కొత్త విధానంతో దోపిడీ జరిగిందని విమర్శలు చేశారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరులో భూకబ్జాలు చేశారని ఆరోపించారు. ఇళ్ల నిర్మాణం పేరుతో వైసీపీ నేతలు దందాలకు దిగారని సీఎం చంద్రబాబు ఆరోపణలు చేశారు. అవినీతి ద్వారా సహజవనరులు ఎలా దోచుకుంటారు, పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు తెస్తారో చూశాం. గత ప్రభుత్వంలో పంచభూతాలను దోపిడి చేశారు. భూములు లిటిగేషన్ తెచ్చి కొట్టేయడం. గతంలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీసును సైతం ఏర్పాటు చేసి అడవులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చాం. అయితే ఇప్పుడు అడవులను కూడా వైసీపీ నేతలు ధ్వంసం చేశారు. ఇప్పుడు నేను చెప్పే రికార్డులు ఒకవంతు అయితే వాస్తవానికి మూడు, నాలుగు రెట్లు విధ్వంసం జరిగింది.

# మాది మాటల ప్రభుత్వం కాదు,చేతల ప్రభుత్వం

**-మాటిచ్చామంటే చేసి చూపుతాం**
**-త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందజేస్తాం**
**-రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**
**-నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు,**



**తరంగాలు/ఖమ్మం అర్బన్ ప్రతినిధి ఖమ్మం :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని.. ఏదైనా హామీ ఇచ్చామంటే కచ్చితంగా చేసి చూపుతామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటించారు.కూసుమంచిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలో ని కొండాపురం,తనగంపాడు గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, ఆరేంపులలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గూడూరు పాడులో పల్లె దవాఖాన నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఇక్కడి ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత పది ఏళ్ల కాలంలో ఆ ప్రభుత్వం పేదలకు కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఆగస్టు నెలలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ గృహాలను కట్టించి ఇస్తామని, పేదోడి సొంతింటి కలను సాకారం చేస్తామని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తున్నామని, మరో రెండు మూడు నెలల్లోనే వాటి ఫలితాలు స్పష్టంగా కనిపిస్తాయని మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చబోతున్నామని, గతంలో ప్రకటించని వాటిని కూడా అమలు చేసి చూపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యకులు కళ్లెం వెంకటరెడ్డి, మట్టే గురవయ్య, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు తమ్మినేని నవీన్, బజ్జూరి వెంకట రెడ్డి, హాఫీజుద్దీన్, మద్ది మల్లారెడ్డి, కేతినేని వేణు, నాగండ్ల శ్రీనివాసరావు, దండ్యాల వెంకటేశ్వరరావు, కనకం వీరబాబు, భుజంగ రెడ్డి, భీష్మాచారి, అజ్మీర అశోక్ నాయక్, కేతినేని వేణు, దాసరి వీరభద్రం, సురేష్ నాయక్, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురువుగా ఓనమాలు దిద్దిస్తూ బి ఎల్ ఆర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిల్లలకు మరియు గర్భిణీ మహిళలకు అందాల్సిన పౌష్టిక ఆహార పదార్థాలు సక్రమంగా వారికి అందజేయాలని సూచించారు అలాగే పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు వారికి అక్షరాలు నేర్పించే మొదటి గురువులు అంగన్వాడీ టీచర్స్ కాబట్టి వారికి బడి వాతావరణ అలవాటు అయ్యేలా వారిని చూసుకోవాలి అని అన్నారు. అనంతరం పిల్లలతో కలసి అక్షరాలు దిద్దించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బీసు చందర్ బావమరిదిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ బావమరిది సాయి ఇటీవల యాక్సిడెంట్ కు గురైనారు. వారిని హైదరాబాద్ లోని సాయి హాస్పిటల్ లో సోమవారం రోజు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించినారు. వీరితోపాటు లోడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రానీయం

**-ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**-నగరంలో కేంద్రీయ విద్యాలయం,అంబేద్కర్ కళాశాల,గిరిజన హాస్టల్ తనిఖీ**
**-సమస్యలు పరిష్కరిస్తామని హామీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ బిడ్డలు ఉన్నత స్థితికి చేరుకోవాలని.. చదివిస్తుంటారని అలాంటి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మంలోని కేంద్రీయ విద్యాలయం,ఎన్ఎస్పీ నగర్లోని అంబేద్కర్ కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి విద్యార్థులను ఆత్మీయంగా పలకరించారు.కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడి ప్రాంగణంలో మొక్క నాటారు. బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి సమావేశమై పలు అంశాలు చర్చించారు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని.. బోధనలో రాజీ పడకుండా తీర్చిదిద్దాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ఇబ్బంది రానీయకుండా.. పరిష్కరిస్తామని అభయమిచ్చారు. చక్కగా చదువుకోవాలని.. రేపటి ఉద్యోగులుగా నిలవాలని ఆకాంక్షించారు. నీటి, భవన సదుపాయ లోటుపాట్లు లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగెందర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కూర్మా రావు, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు మహేష్,కాకి శ్రీను, నగేష్, ఆయా సంస్థల బోధనా, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

**-జీఓ 10 ని రద్దు చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచాలి**
**-ఎమ్మెల్యేకు అంగన్వాడీల వినతి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిఐటియూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై జరగబోయే అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు జీవో 10ని రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంచుతూ వి ఆర్ ఎస్ సౌకర్యం కల్పించాలని దానికోసం కొత్త జీవో ఇవ్వాలని కోరారు హెల్పర్స్కు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలని 24 రోజుల సమ్మె వేతనం ఇవ్వడంతోపాటు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు రిటైర్మెంట్ సమయంలో టీచర్కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని కోరారు. వేతనాలు ప్రతినెల 5వ తేదీ లోపు చెల్లించాలని రెండో పిఆర్సి ప్రకారం ఐదు శాతం ఐ ఆర్ వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి చెల్లించాలని, జీవో 11న సవరించాలని కోరారు ఐసిడిఎస్ లో ఆన్లైన్ యాప్లన్నిటిని రద్దు చేయాలని ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని, అంగన్వాడీ ఉద్యోగులకు ఆసరా, కళ్యాణ లక్ష్మి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని అమలు చేయాలన్నారు. పీఆర్సి జూలై 2021 అక్టోబర్ నవంబర్ మూడు నెలలవి వెంటనే చెల్లించాలన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, పక్క భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. కారుణ్య నియామకాలు అమలు చేయాలని, జీవో 14,8 లను సవరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు బొందు పార్వతి, బెజ్జం నాగమణి, స్వరాజ్యం, రషీదా బేగం, గుంటి విజయ, రాధభాయి,వసీమ బేగం, లక్ష్మీ, నాగమ్మ, చంద్రకళ, జ్యోతి, యాదమ్మ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## వి ఆర్ ఫౌండేషన్ అవార్డ్స్ ఫంక్షన్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వానం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 25వ తేదీన హైదరాబాద్ హబ్సిగూడ లోని హెటల్ సుప్రభాత్ నందు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో నిష్టాతులై ప్రతిభ కనభరుస్తున్న వారికి ప్రతిభ సేవా అవార్డ్స్ అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని వి ఆర్ ఫౌండేషన్ కమిటీ నుండి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలసి ఆహ్వానించడం జరిగింది. ఆహ్వానించిన వారిలో జిసియస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వి ఆర్ శ్రీనివాస్ రాజు,ముఖ్య కార్యదర్శి మధుకర్ గౌడ్, జూరీ కమిటీ సభ్యులు ప్రసాద్, అడ్వయిజరీ బోర్డు కమిటీ సభ్యులు కానుగంటి శ్రీశైలం, అడ్వయిజరీ కమిటీ సభ్యులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ప్రభాకర్ రెడ్డి,రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో విష జ్వరాలు

**-రోగులను పరామర్శించిన మంత్రి పొంగులేటి**



**తరంగాల/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామం లో విష జ్వరాలతో బాధ పడు తున్న స్థానికులను (రోగులను) మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం పరామర్శించారు. సంబంధిత అధికారులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...గత పది సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కల్పించలేదు,ఏ గ్రామానికి వెళ్లిన మౌలిక వసతులపై దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి.ఇచ్చిన మాట ప్రకారం పేద వారికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వీలైనంత తొందరగా నిధులు మంజూరు చేయిస్తా,ధనిక రాష్ట్రం అని చెప్పుకున్న గత ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమైంది.గ్రామాలను తీర్చిదిద్దే బాధ్యత ఈ ప్రభుత్వం కచ్చితంగా చేస్తుందన్నారు.

## ఆత్మకూరు(ఎం) పట్టణంలో మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని,చెట్లను తొలగించాలి




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ఆత్మకూరు(ఎం) పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపం నుండి బక్క మల్లయ్య కుంటలకు వెళ్లే మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కాల్వకు ఇరువైపులా పెరిగిన పిచ్చి చెట్లను వెంటనే తొలగించి ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. సోమవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నుండి బక్క మల్లయ్య కుంటలోకి ఉన్న మురుగు కాలువ పూర్తిగా చెత్తా చెదారంతో నిండిపోయిందని ఈ కాల్వకు ఇరువైపులా చెట్లుపెరిగి దోమలు మురుగునీటి వాసన ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించాలని చెట్లు చదరాలను తొలగించాలని బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల ఇండ్ల మధ్యలో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి దోమలు పెరగడానికి అవకాశం ఉందని దీంతో అక్కడ ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు వీటిపై దృష్టి పెట్టి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయంకు,ఎంపీడీఓ కార్యాలయానికి, పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంచనారసింహుని ఆలయంలో సోమవారం నాడు యాదాద్రి కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా వైకుంఠ ద్వారం వద్ద పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఆలయ సిబ్బంది అధికారులు,స్థానికులు వేలాది మంది భక్తులు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూతుర్లు అఖిల శృతి కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు. గిరి ప్రదక్షిణ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేసారూ. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తూన్న వనమహొత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్రత మండపం వద్ద మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని సైదాపూర్ గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు.

## అమ్మ మాట-అంగన్వాడి బాట





**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** 32 వ డివిజన్ కమ్యూనిటీ హాల్ నందు ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన జూలై 15 నుంచి 20వ తారీకు వరకు జరిగే అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పల్లం పద్మ హాజరై అంగన్వాడి కేంద్రాలలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆటపాటలు, విద్య ,ఆరోగ్యంగా ఉండుటకు పౌష్టికాహారం,అంగన్వా టీచర్లు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు అంగన్వాడీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ సందర్భంగా పిల్లలకు జూలై కార్యక్రమాలు అంగన్వాడి టీచర్లు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ పద్మ మొక్క నాటారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు శ్రీలత, విజయలక్ష్మి ,స్వరూప ,సరిత, సవిత ,కళ్యాణి, సునీత, ఆర్ పి కృష్ణవేణి, ఓబి పద్మ, ఏ ఎల్ ఎం సి కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులను ఆదుకుంటాం


### -పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**తరంగాలు/పరకాల:** దామర చెరువు మత్తడి నిర్మాణ పనులలో భూములు కోల్పోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులు, రైతులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మాదరం గ్రామ శివారు సర్వే నంబర్ 342 లో భూములు కోల్పోతున్న రైతులకు రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని త్వరలో అందేలా కృషి చేస్తానని స్థానిక రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. రైతులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి, మంత్రులకు స్వాగతం పలికిన

### -టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు









**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం విధివిధానాలపై ఉమ్మడి జిల్లా రైతులతో హన్మకొండ కలెక్టర్ట్ లో నిర్వహించిన సదస్సులో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లకు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## 35 ఏళ్లగా నడుస్తున్న దారిని మూసేశారు

### దారిలో ముళ్ల కంపలు, చుట్టూ పంట పొలాలు



మిర్యాలగూడ నియోజకవర్గం లోని మిర్యాలగూడ మండలం జేత్యా తండ గ్రామపంచాయతీలో ఉన్న బిసి కాలనీకి వెళ్లే దారిని మూసివేసిన వారిపై చర్య తీసుకోవాలని మిర్యాలగూడ ఆర్డిఓ కార్యాలయం ముందు గ్రామస్తులతో ధర్నా చేసిన ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య. అనంతరం మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా బిసి కాలనీకి వెళుతున్న బాటను ఎస్టీ కాలనీ వారు మా తండాలో నుంచి నడవద్దని అడ్డంగా ఇటుక గోడ నిర్మాణం చేయడం జరిగింది. దీనివలన బిసి కాలనీ సంబంధించిన 200 మంది ప్రజలు 40 రోజులుగా దారి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు స్కూల్ కి వెళ్లేందుకు కాలనికి నీళ్లు వచ్చే ఆటోలు కానీ,కాలనీ లో ఉన్న బిసి ప్రజలకు అనారోగ్యంగా ఉంటే హాస్పిటల్ కి వెళ్లాలంటే ఆటోలు వెళ్లే పరిస్థితి లేదు. వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో , ఎంపీడీవో, డి ఎల్ పి ఓ అధికారి, మండల పోలీసు అధికారులు వెంటనే స్పందించి దారికి అడ్డంగా కట్టిన గోడను వెంటనే తీసివేసి బిసి కాలనీ ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎం సి ఐ పి యు నల్గొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జేత్యా తండ మాజీ గ్రామ ఉపసర్పంచ్ చిర్ర మల్లేష్,కటికర్ల శ్రీను, ఎలకాని శ్రీను, దొండ నాగయ్య హరి నారాయణ కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## మురికి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్నిచెట్లను తొలగించాలి

### -సిపిఎం డిమాండ్




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని వెల్వర్తి రోడ్డు నుండి పాత ఎమ్మార్వో కార్యాలయం వెళ్లే దారిలో మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కాల్వకు ఇరువైపులా పెరిగిన పిచ్చి చెట్లను వెంటనే తొలగించి ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎంపోరుబాటకార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం ఏరియాలో సర్వే నిర్వహించారు వెల్వర్తి రోడ్డు నుండి పాత ఎమ్మార్వోకార్యాలయానికి వెళ్లే దారిలో ఉన్న మురుగు కాలువ పూర్తిగా చెత్తా చెదారంతో నిండిపోయిందని ఈ కాల్వకు ఇరువైపులా చెట్లుపెరిగి దోమలు మురుగునీటి వాసన ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వెంటనేగ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించాలని చెట్లు చదరాలను తొలగించాలని బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల ఇండ్ల మధ్యలో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి దోమలు పెరగడానికి అవకాశం ఉందని దీంతో అక్కడి ప్రజలుడెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా లాంటి జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు వీటిపై దృష్టి పెట్టి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసునరసింహ, నాయకులు కొండూరుసత్తయ్య, వేములలక్ష్మయ్య, నరేందర్,కవిత,యాకమ్మ,సురేష్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో వాహన తనిఖీలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై వలిగొండ మండల ఎస్సై మహేందర్ లాల్ తమ పోలీసు సిబ్బందితో సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు,వాహన తనిఖీలలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలను మైనర్లకు వాహనాలు ఇవ్వటం నేరం అని పలు వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలియజేశారు.

## రామ కృష్ణ మఠం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శిక్షణ సదస్సు

### -హాజరైన సిడిపిఓ చంద్రకళ

### -ప్రముఖ వ్యాపార వేత్త రచ్చ శ్రీను



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం రోజున రామకృష్ణ మఠం వారి ఆధ్వర్యంలో ఆర్య జనని గర్భిణీ స్త్రీలకు శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ముఖ్య అతిథిగా సీడీపీఓ చంద్రకళ శిక్షణా నిపుణులు నిహారిక హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భంతో ఉన్నపుడే శిశువుకు మంచి పరివర్తన ఇవ్వాలని,పౌష్టిక ఆహారం తీసుకోవాలని చెప్పడం జరిగింది. యోగా నిపుణులు మాధవి గర్భిణి స్త్రీలకు యోగా, ధ్యానం చేయించిన తర్వాతా తగు సూచనలు ఇచ్చారు. ఈ సదస్సు కి 130 మంది గర్భిణీ స్త్రీలు 100 మంది అంగన్వాడి టీచర్లు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపార వేత్త రచ్చ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడాలరు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ దశరథ మరియు జీవన్, సూపర్వైజర్ జంగమ్మ శ్రీ లక్ష్మీ నరసింహ పంక్షన్ హాల్ యాదగిరిగుట్ట సిరిమల్లె గౌరమ్మ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎమెరల్డ్ కె బి ఈవెంట్స్ భాస్కర్ మరియు సంఘా మిత్ర సేవా సమితి వాలంటీర్లు పాల్గొన్నారు.

# అర్హులకే రైతు భరోసా






**-వ్యవసాయాన్ని ఆదుకునేలా రైతు భరోసా**
**-సన్నకారు చిన్నకారు రైతులకే చేయూత**
**-హామీ అమలుకే ప్రజాభిప్రాయ సేకరణ**
**-ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీతక్క**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**





తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో : వ్యవసాయాన్ని ఆదుకునేలా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క పేర్కొన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రైతు భరోసా పథకం విధివిధానాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్ మల్లు భట్టి విక్రమార్క, సభ్యులైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, ఎంపీ లు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, తదితరులు హాజరయ్యారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు భరోసా పథకాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలను నిర్వహించి రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభ సమావేశాల్లో చర్చించిన అంశాలను తీర్మానం చేయనున్నట్లు అన్నారు.ఎన్నికలకు ముందు హామీలను ప్రకటించామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ లో నిర్వహించిన సమావేశంలో రాహుల్ గాంధీ రైతులకు పలు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు. మహిళలకు సంబంధించి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లకు సంబంధించి చర్యలు మొదలుపెట్టామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను అందించనున్నట్లు పేర్కొన్నారు. సాగు కోసం రైతులకు ఒక దఫా పంట సాయాన్ని చెల్లించామని తెలిపారు. రాష్ట్రంలోని రైతులందరి అభిప్రాయాల మేరకు ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కేబినెట్ సబ్ కమిటీ రైతుల అభిప్రాయాలను రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటుందని, రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభలో అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో చర్చించి రైతు భరోసా కోసం తీర్మానం చేయనున్నట్లు చెప్పారు. రైతులకు పంట సాయం కోసం ప్రభుత్వం అందించే ప్రతి పైసా ఎక్కడ కూడా దుర్వినియోగం కాకూడదనే రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమావేశాల్లో సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కట్టే పన్ను లతో ప్రజల సంక్షేమం కోసం పథకాలను అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా విషయంలో ప్రజల అభిప్రాయమే జీవోగా రాబోతుందన్నారు. సంపూర్ణంగా ప్రజలు ఏమి చెబితే దాన్నే అమలు చేస్తామన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజల ఆలోచనల మేరకు నిర్ణయం తీసుకుంటుందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విషయంలో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశాల్లో ప్రతి రైతు చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని వాటిపై చర్చిస్తామన్నారు.

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...**

గత ఆరు నెలల క్రితం తమ ప్రభుత్వం ఏర్పడిందని, తెలంగాణలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సూచనల మేరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం విధివిధానాల రూపకల్పన జరుగుతుందన్నారు. రైతుల ఖాతాల్లో 7562 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. రైతుబంధు లో జరిగిన అనేక అవకతవకలు రైతు భరోసా విషయంలో జరగకూడదనే ఉద్దేశంతోనే రైతుల అభిప్రాయాలను తీసుకొనేందుకు సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్య రైతులు, చిన్న, సన్న కారు రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందనే సమావేశాల్లో అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే ఎలాంటి పరిహారం రాకపోయేదని అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోతే బీమా ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.

**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...**

పేదోడి రాజ్యం రావాలని, మంచి ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని, అందుకు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికే 7 లక్షల కోట్ల అప్పు భారం తమకు అప్పగించారని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమాలను తమ ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రైతులను, నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం ప్రధాన ప్రతిపక్షం చేస్తుందన్నారు. ఇన్కమ్ టాక్స్, పాన్ కార్డ్ ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వరని చేస్తున్న దుష్ప్రచారం సరికాదన్నారు. రైతులకు సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వం వెనకడుగు వేయదని, రైతుల నిర్ణయాలే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలుగా పరిగణిస్తామన్నారు.

**-రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అర్హులైన రైతులకు రైతు భరోసాను ఇవ్వాలనే సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కి రైతుబంధు విషయంలో కటాఫ్ పెట్టుకోవాలని తాను చెప్పానని, తాను చెప్పిన విషయాన్ని వినకపోగా మిగిలిన 20% మంది రైతులకు కూడా రైతుబంధు వర్తింపజేయడంతో ప్రజాధనం దుర్వినియోగం అయిందన్నారు. ఇందిరా గాంధీ నిరుపేదలకు అందించిన భూములను ధరణి పోర్టల్ రాకతో అన్యాయం జరిగిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతోనే న్యాయం జరుగుతుందని, నాలుగు గోడల మధ్య జరగదని ప్రజల హర్షించే విధంగా రైతు బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని అన్నారు. పంటలకు బీమా ఎలా చేస్తున్నామో అదేవిధంగా పశు వులకు కూడా బీమాను వర్తింప చేస్తే బాగుంటుందన్నారు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు మేలు చేసేందుకు రైతు భరోసా పథకాన్ని తీసుకువస్తున్నారన్నారు. ప్రజలు హర్షించే విధంగా రైతు భరోసా ఉండబోతుందన్నారు

**-రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ....**

గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో అందించిన పథకంలో లోపాలు ఉన్నాయన్నారు. నిజమైన రైతులకు, కష్టపడే రైతులకు రైతుబంధుతో అన్యాయం జరుగుతుందన్నారు. పేరుకే పెట్టుబడి పథకం అయినా నిజమైన రైతులకు అందలేదన్నారు. అసలైన రైతులకు రైతు భరోసా అందించాలని తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు భరోసా విషయంలో రైతుల అభిప్రాయం అనేది ఎంతో ముఖ్యమన్నారు. అందుకే జిల్లాల వారీగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి రైతుల అభిప్రాయాలను తీసుకొని ఒక మంచి నిర్ణయంతో మంచి పాలసీని తీసుకురానున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవంగా వ్యవసాయం చేసే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పేద రైతులకు న్యాయం జరిగేలాకృషి చేస్తామన్నారు.రైతు భరోసా ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన పలువురు రైతులు, యువ రైతులు, ప్రొఫెసర్లు, వైద్యులు రైతు భరోసా కు సంబంధించి పలు సూచనలు చేశారు.

**-అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాత్రికేయులతో మాట్లాడుతూ..**

రైతుల అభిప్రాయాల మేరకు శాసనసభలో రైతు భరోసా పథకం రూపకల్పనకు చర్చిస్తామన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉపాధి హామీ పథకం కూలి నుండి ప్రజలందరూ ప్రత్యక్షంగా పరోక్షంగా వస్తున్న పన్నులను ప్రతి రూపాయిని ఆదా చేసి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు. అందుకు ఉప సంఘంతో అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నామని, కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమక్షంలో ప్రజల అభిప్రాయాలనే ప్రభుత్వ ఉత్తర్వులుగా చారిత్రాత్మక నిర్ణయంగా తీసుకురావడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, దివాకర, ఉమ్మడి జిల్లా రైతులు రైతు సంఘాల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాఠశాల తరపున శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరియాల దామోదర్ , తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య , తాజా మాజీ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య , కందుల సంతోష్ , ఏఏ పిసి చైర్ పర్సన్ భాష బోయిన భారతమ్మ , మాజీ చైర్మన్ అశోక్ మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు కదారి సతీష్ , నాతి మల్లేష్, షారాజి బాబు, ఆవుల వెంకటేశ్వర్లు, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అనిత, సునీత మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భయంతో సీఎం రేవంత్ రెడ్డి అక్రమ అరెస్టులు చేయిస్తుండు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నుంచి సోమవారం రోజు బీసీలు, నిరుద్యోగులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెక్రటేరియట్ ముట్టడికి ప్రజా సంఘాల నిర్ణయానికి మద్దతు ఇస్తూ పెద్ద ఎత్తున బయలుదేరిన విద్యార్థినాయకులను ముందస్తు బొమ్మలరామారం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో ధీరావత్ బాల్ సింగ్ నాయక్, మానుక రాజు యాదవ్, బాధిని నిఖిల్ గౌడ్, ఆడిజెర్ల వెంకటేష్, దిరావత్ లక్ష్మణ్, మోతే మధన్ తదితరులు ఉన్నారు.

# భూ కబ్జా, అక్రమ నిర్మాణం పై గ్రీవెన్స్ లో బాధితులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

**-అక్రమాల నిర్మాణ ల పై మహిళా ల పై దాడులను పట్టించుకొని జిల్లా అధికార యంత్రాంగం.**

**-అక్రమ నిర్మాణం నిలుపుదల పై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు సూచన**



తరంగాలు /ఖమ్మం ప్రతినిధి /

తమభూమిని బలవంతంగా కబ్జా చేయడమే కాకుండా వాసిరెడ్డి శ్రీనివాసరావు, కోన గోవిందరావు , తమ్మారపు లక్ష్మణ్ అనే వ్యక్తులు అక్రమ నిర్మాణాలు మొదలు పెట్టారని బాధిత మహిళలు. చేపూరి పద్మ శ్రావణి , నైనిషా, నవ జ్యో త్ సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎదుట తమ భాదను వినిపించగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ప్రజా సంఘాల నాయకులు , బాధితులు తెలిపారు. అంతేకాకుండా ఈ విషయంపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు నిలుపుదల చేయాలని సూచిస్తానని పేర్కొన్నట్లు వివరించారు. అదేవిధంగా ఈ అంశంపై సి పి కు సైతం తగిన సమాచారం పంపుతాను అన్నారు. వివిధ సంఘాల నాయకులు , బాధితుల కథనం మేరకు వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 494 లో వచ్చే రోటరీ నగర్ అంతర్భాగ శ్రీ నగర్ రోడ్డు నెంబర్ 15 , సందులో 15 / 02 / 13 లో బాధితులు నివసిస్తున్నారు. ఈ సర్వే నెంబరు పరిధిలో 13 సంవత్సరాల క్రితం మూడు ఎకరాల 1. 33 కుంటల స్థలాన్ని చేపురి పద్మ , చేపురి సంధ్యారాణిలు కొనుగోలు చేశారు. కాగా ఈ భూమి తమదని గత కొంతకాలంగా తమకు అన్ని విధాలుగా వేధిస్తున్న వాసిరెడ్డి శ్రీనివాసరావు , కోన గోవిందరావు ,తమ్మరపు లక్ష్మణ్ లు ఇటీవల తమ భూమిని బలవంతంగా ఆక్రమించుకొని , ఆ భూమిలో అక్రమ నిర్మాణం మొదలు పెట్టారని అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా , హైకోర్టు లలో కేసు నడుస్తూ , తుది తీర్పు పెండింగ్ లో ఉండగా ఇరుపక్షాలు ఆ స్థలంలో వెళ్లకూడదనే నియమ నిబంధన ఉన్నప్పటికీ సదరు నిందితులు వీటిని అతిక్రమించి, స్థలం కబ్జా చేయడంతో పాటు అక్రమ నిర్మాణాలను మొదలుపెట్టారని తెలిపారు. ప్రశాంతమైన ఖమ్మం నగరంలో ఇటువంటి చర్యలు శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు , ఉన్నత అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి, తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బృందంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి. కృష్ణారావు , సీనియర్ ఉద్యమకారులు పగడాల నరేందర్ , మందడపు శంకర్రావు , రాచమల్ల ఉమా యాదవ్ , మహాత్మా జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పెల్లూరి విజయకుమార్ , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , ఎంబీసీ చైర్మన్ బాసాటి హనుమంతరావు , ఉద్యమకారులు రెడ్డి బోయిన వరలక్ష్మి , బా లిన భాస్కర్ రెడ్డి , బుఖ్య శ్రీనివాస్ నాయక్ , దేవల్ల నాగేశ్వరావు , జల్లిపల్లి సైదులు , తాడొజు వెంకట చారి , శ్రీనివాస్ , నాగేశ్వరరావు , అనంతలక్ష్మి ,స్వరూప , ధనలక్ష్మి ,ఆకారపు కృష్ణవేణి ,దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



తరంగాలు -మహబూబాబాద్

సోమవారం నాడు, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుల ను అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) డేవిడ్, లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు దరఖాస్తుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు పరిష్కారానికి తగు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సోమవారం నాడు, రెవెన్యూ శాఖ 58, డిఆర్డిఏ 13, విద్యుత్ శాఖ 1, మున్సిపల్ శాఖ 10, పోలీస్ శాఖ 02, ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం (125) దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మద, సీపీఓ సుబ్బారావు,డిఈఓ రామారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎంపీటీసీ పదవి విరమణ సన్మాన కార్యక్రమం



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీపీ ఎంపీటీసీ పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారికి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. తమ పదవి కాలంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవలు అందించారు కాబట్టే సోమవారం ఇలా గ్రామస్థులు చేతుల మీదుగా సన్మానం అందుకుంటున్నారు... ఇలాగే పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేసే నాయకులను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుంది అలాగే ప్రజలు కూడా గుర్తిస్తారు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# గేట్ పరీక్షలో అల్ ఇండియా ర్యాంక్ సాధించిన సంకే పల్లవి

**-పల్లవిని సత్కరించి లాప్ టాప్ అందచేసిన**

**- మంత్రి దనసరి అనసూయ సీతక్క**



తరంగాలు/ములుగు:

గేట్ పరీక్షలో ఆల్ ఇండియా 104 ర్యాంకు సాధించిన తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సంకే పల్లవికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శాలువాతో సత్కరించి లాప్ టాప్ ను అందచేసి అభినందించారు .ఈ సందర్భంగా సంకే పల్లవి మాట్లాడుతూ మంత్రి, కలెక్టర్ లతో వేదిక పై నిలబడి సన్మని0చుకోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశనుంచే జీవిత ఆశయం కోసం అహర్నిశలు కృషి చేయాలని, చదువుకు ఏది ఆటంకం రాదని , తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించి గేట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించాలని నాన్న మరణించినప్పటికీ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, దాతల సహాయంతో చదివి ర్యాంకు సాధించానని మరెన్నో విజయాలను సాధించాలని జీవిత ఆశయం పట్టుదలతో ముందుకు వెళుతున్నానని ప్రతి విద్యార్థి, విద్యార్థి దశలోనే జీవిత ఆశలను ఎంచుకోవాలని సాధనకు కృషి చేయాలని తెలిపారు.

# నాణ్యమైన విద్యతోపాటు 100% ఉత్తీర్ణత సాధించాలి

**-మండల విద్యాధికారి గుగులోతు రాము**



తరంగాలు -నర్సింహులపేట

మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయంను సోమవారం మండల విద్యాధికారి గుగులోతు రాము సందర్శించారు. ఈ సందర్భన లో పదవ తరగతి విద్యార్థినిలు చదువు పట్ల ఏకాగ్రత తో చదవాలని , మంచి గ్రేడ్ పాయింట్ సాధించి తల్లిదండ్రులకు , టీచర్ లకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. అనంతరం విద్యార్థినిలకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా మొక్క ను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోతె శ్రీనివాస్, పాఠశాల ప్రత్యేక అధికారిని స్వప్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ రిజర్వేషన్లను బీసీడీ నుండి బీసీఏ లోకి మార్చాలి





**-ఫిరంగి గడ్డ నుండి వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ**

**-ఎమ్మార్వో విజయసాగర్ కు వినతి పత్రం అందజేత.**

**-అభయహస్తంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి.**

**-ముదిరాజ్ మహాసభ నాయకులు పల్లెబోయిన అశోక్, సొప్పరి సోమయ్య, పొన్న మొగిలి**

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:

ముదిరాజ్ రిజర్వేషన్ లను బీసీడీ నుండి బీసీఏ లోకి మార్చి, ముదిరాజ్ ల హక్కులను తెలంగాణ ప్రభుత్వం అందించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ముదిరాజ్ లకు అభయహస్తంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలను సమర్పించే కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట పట్టణంలో ఫిరంగి గడ్డ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీని మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు సొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ కుల సభ్యులు జై ముదిరాజ్, జై జై ముదిరాజ్, ముదిరాజుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో భారీ సంఖ్యలో తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎమ్మార్వో విజయసాగర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, రాష్ట్ర ఎన్నారై ముదిరాజ్ కన్వీనర్ శానబోయిన రాజ్కుమార్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్న మొగిలి హాజరై మాట్లాడుతూ...... తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ముదిరాజులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిసిడి నుండి బీసీఏలోకి ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వం పంపిణీ చేసే చేప పిల్లల విధానాన్ని రద్దుచేసి బదులుగా నగదు బదిలీని అందించాలని, ముదిరాజుల సంక్షేమం కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం రూ.1000 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు స్పందించిన స్థానిక ఎమ్మార్వో విజయసాగర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సభ్యులు నారెల్లి సుధాకర్, కుమారస్వామి, భూమ రమేష్, కుమారస్వామి, ప్రభాకర్, బచ్చుల స్వామి, పిట్టల భాస్కర్, పిట్టల రాజు, పిట్టల కుమారస్వామి, మట్టపల్లి సుభాష్, సంగినేని భీమరాజు సుంకరి భిక్షపతి, వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు ఎంపీ



తరంగాలు ,మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట్రాం రెడ్డి కు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, డాక్టర్ రామచంద్రనాయక్, దొంతు మాధవరెడ్డి, మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. కూడా చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శాలువాలతో సన్మానం చేశారు.

## సంజీవరెడ్డి భవన్ లో ఆటో డ్రైవర్ల నిరసన



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:



ఆటో డ్రైవర్ల పట్ల ఐ ఎన్ టి యు సి జిల్లా కమిటీ వైఖరి నిరసిస్తూ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా & నగర కమిటీ ఆధ్వర్యంలో సంజీవరెడ్డి భవన్ నందు జిల్లా ఐ ఎన్ టి యు సి సమావేశాన్ని బహిష్కరించి నిరసన తెలియజేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీ కోసం యూనియన్ కోసం పనిచేసిన వారిని గుర్తించకుండా ఆటో యూనియన్ కి సంబంధం లేని వ్యక్తులకు బాధ్యతలు ఇస్తాం అని చెప్పడంతో డ్రైవర్స్ అందరూ మీటింగ్ ని బహిష్కరణ జరిగింది...ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గా విప్లవ కుమార్ నే కొనసాగించాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేయడం జరిగింది. అదే విధంగా ఆటో యూనియన్ నగర ఉపాధ్యక్షులు గయజ్ పాష మాట్లాడుతూ.. ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు గా ఉన్నటువంటి నరాల నరేష్ మోహన్ నాయుడు తన మాట విన లేదనే ఉద్దేశంతో తన పై కొంతమంది ని ఉసిగొల్పి హత్యయత్నానికి పాల్పడటం జరిగిందని దీనిపై జిల్లా ఐ ఎన్ టి యు సి దృష్టికి తీసుకొని వెళ్లిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని గతంలో బిఆర్ ఎస్ లో పనిచేసి ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేసిన వాళ్లను యూనియన్ లో తీసుకోవాలని ప్రయత్నం చేశారని దానిని అడ్డుకున్నందుకే మాపై కక్ష కట్టారని తెలిపారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వం మంత్రులు కలగజేసుకోని యూనియన్ సజావుగా నడిచే విధంగా చూడాలని కోరారు.

## తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో 34వ వార్డులో స్వచ్ఛభారత్



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ 34 వ వార్డు లో స్వచ్ఛ భారత్ లో భాగంగా మున్సిపల్ శానిటరీ వర్కర్స్ తో కలిసి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మరియు వార్డు కౌన్సిలర్ ఉబ్బపల్లి వెంకమ్మ సోములు మరియు వార్డు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వార్డు లో పలు డ్రైయిన్స్ లో సిల్ట్ తీయించి పిచ్చి చెట్లను తీసేసి వార్డు నీ స్వచ్ఛ రహిత వార్డు గా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు

## జూలూరుపాడు ఎస్సైగా రాణా ప్రతాప్

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

జూలూరుపాడు ఎస్.ఐ గా బి.రాణాప్రతాప్ బాధ్యతలు స్వీకరించారు. వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లూరి శరత్ చౌదర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చెయ్యడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశం





**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి పథకంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎపీఎంలు, మరియు మహిళా సంఘసభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సభ్యులు మరియు ఆఫీస్ బేరర్ లకు మహిళా శక్తి పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా కోటీశ్వరులని చెయ్యాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపరచాలని తెలిపారు. స్వయం సహకారక సంఘాల ద్వారా పలు రకాల పరిశ్రమలను ఏర్పాటు చేసి మహిళలు అభ్యున్నతికి ఈ పథకం తోడ్పడుతుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన మరియు ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని తెలిపారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువుల మార్కెట్ మరియు ప్రజల అవసరమైన వస్తువులు చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, ఆ జోల పెంపకం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కుట్టు మిషన్ కేంద్రాలు, మీసేవ కేంద్రాలు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు మరియు డబ్బా వాలా కేంద్రాలు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా సంఘంలోని గ్రూప్ సభ్యులందరూ సమన్వయంతో కృషిచేసి అభివృద్ధి సాధించాలని తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ లో ఎంత ఆదాయం వస్తుంది అనే అంచనా వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలు,ఏ పి ఎం లు వారి లక్ష్యాల కోసం మహిళా సంఘాలపై ఒత్తిడి తేవద్దని వారికి అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని సూచించారు. రానున్న సంవత్సర కాలంలో జిల్లా లక్ష్యం వ్యవసాయం,చేపల పెంపకం, పాడి పరిశ్రమ మరియు కోల్డ్ స్టోరేజ్ ప్రయోగాత్మకమైన పద్ధతుల ద్వారా అభివృద్ధి సాధించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్ మరియు అన్ని మండలాల ఎంపీడీవోలు,ఏపీఎం, మహిళా సంఘ సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు

## అడవి పంది దాడిలో మహిళకు గాయాలు



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

అడవి పంది దాడి చేయడంతో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వాకిటి లక్ష్మమ్మ అనే మహిళ కూలి పనులలో భాగంగా పొలంలో వరి నాట్లు వేసే పనిలో నిమగ్నమై ఉండగా కొందరు వేటగాళ్లు అడవి పందులను వేటాడుచు వాటిని తరమడంతో అవి వరి నాట్లు వేస్తున్న మహిళల వైపు దూసుకొచ్చి అందులో వాకిటి లక్ష్మమ్మ అనే మహిళ పైకి దూసుకొచ్చి దాడి చేసి తీవ్రంగాగాయపరిచాయి గాయపడిన మహిళను చికిత్స కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా తదుపరి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కాకతీయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ం

## కాంగ్రెస్ లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు వీరే

-తెలంగాణలోబీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్లు తగులు తున్నాయి. 2023 ఎన్నికల తర్వాత ఇప్పటి వరకు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



స్టేషన్ ఘన్పూర్ - కడియం శ్రీహరి భద్రాచలం- తెల్లం వెంకట్రావు గద్వాల్- బండ్ల కృష్ణమోహన్ రాజేంద్రనగర్- ప్రకాష్ గౌడ్ శేరిలింగంపల్లి- అరికెపూడి గాంధీ ఖైరతాబాద్- దానం నాగేందర్ బాన్సువాడ- పోచారం శ్రీనివాస్ రెడ్డి జగిత్యాల- సంజయ్ కుమార్ చేవెళ్ల- కాలే యాదయ్య

## భార్య పిల్లలను బలిగొన్న కాలయముడు

**-ఖమ్మం జిల్లాలో వీడిన మర్డర్ హిస్టరీ**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండా హర్యతండా గ్రామాలలో మే 28 సాయింత్రం రోడ్ ప్రమాదం జరిగిన విషయం విదితమే.ఈ విషయంపై ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ.. బోడ ప్రవీణ్ అనే డాక్టర్ హైదరాబాద్ నుండి వాళ్ళ గ్రామానికి వెళుతుండగా కారు ప్రమాదంలో కుటుంబసభ్యులు భార్య బోడ కుమారి,కూతుళ్ళు బోడ కృషిక, బోడ కృతికలు మరణించినట్లు సృష్టించడం జరిగిందన్నారు.ఆ ప్రమాదంలో భర్త ప్రవీణ్ మాత్రం స్వల్ప గాయాలు అయి బయటపడడంతో ప్రమాదంగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.అయితే మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపించడంతో అనుమానస్పద హత్యగా దర్యాప్తు చేసిన పోలీసులు విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి.నిందితుడు బొడ ప్రవీణ్ ఫిజియోథెరపిస్ట్గా హైదారాబాద్లో ప్రభుత్వ డాక్టర్గా పని చేస్తున్నట్లు తెలిపారు.ఆ సమయంలో కేరళకు చెందిన సోనీ ఫ్రాన్సిస్ అనే మరో నర్స్తో అక్రమ సంబందం కొనసాగిస్తునట్లు ప్రవీణ్ తెలిపారని ఎసీపీ పేర్కొన్నారు.ఇంట్లో గొడవలు జరగడంతో సోనీ, ప్రవీణ్ పక్కా ప్రణాళికతో భార్య పిల్లల అడ్డు తొలగిస్తే ప్రశాంతంగా వుండొచ్చు అని మే 28 తేదీ హైదారాబాద్ నుండి ఇంటికి బయలుదేరి సాయంత్రం సమయంలో తనతో తెచ్చుకున్న డ్రగ్ కాల్షియం ఇంజెక్షన్లో కలిపి ఇవ్వడంతో మరణించింది అని ధృవీకరించుకొని ఇద్దరు పిల్లలను నోరు మూసి ఊపిరి ఆడకుండా చేసి చంపడం జరిగిందని నిందితుడు ఒప్పుకున్నట్లు తెలిపారు.మంచుకొండ గ్రామం దాటిన తరువాత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించడానికి కారు లెఫ్ట్ సైడ్ పొదల్లోకి వెళ్లి చెట్టుకు గుద్ధి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాడని ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు.అన్ని ఆధారాలు సేకరించి నిందితుడు ప్రవీణ్ ను అరెస్ట్ చేసి,రిమాండ్ కు తరలించారు.కేసు విచారణ చేసిన పోలీసు అధికారులు సీఐ శ్రీహరి, ఎస్సై సురేష్ ను పోలీస్ కమిషనర్ లను అభినందించినట్లు ఎసీపీ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మతోన్మాదుల అకృత్యాలను సామాజిక శక్తులు సమైక్యంగా ప్రతిఘటించాలి

-కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపు
-రాష్ట్రంలో దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలు
-కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు
-హన్మకొండ లో ప్రారంభమైన కెవిపిఎస్ రాష్ట్ర సామాజిక తరగతులు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

కేంద్ర రాష్ట్ర పాలకులు మారినప్పటికి దళితుల బ్రతుకులు మారడం లేదని రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగాన్ని రద్దు చేసే మతోన్మాద పాలకుల గద్దె నెక్కడంవల్ల అట్టడుగు ప్రజలైన దళితులపై అకృత్యాలను పెరుగుతున్నాయని వాటిని సామాజిక శక్తులు సమైక్యంగా అడ్డుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.సోమవారం హనుమకొండ దీప విద్యుత్ భవన్ లో కెవిపిఎస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ తరగతిలో ప్రారంభ సూచకంగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ జెండాలు ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సర్కార్ పదేళ్ల కాలంలో దళితులపై 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు పెరిగాయి అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లను సామాజిక న్యాయాన్ని సమాధి చేసిందన్నారు గోరక్షక దళాల పేరిట దళితుల ప్రాణాలతో చెలగాటమాడిందన్నారు ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాల్లో హింస పెరిగిందన్నారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరించిందన్నారు దేశంలో దళితులు 20 శాతం ఉండగా జనాభా దామాషాలో నిధులు కేటాయించలేదు అన్నారు బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా వివక్ష పాటించిందన్నారు ఉత్తరప్రదేశ్ కేంద్రంగా దళితులపై దౌర్జన్యాలు పెరిగాయి అన్నారు రాజ్యాంగం రద్దు చేయడానికి ఆర్ఎస్ఎస్ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందన్నారు ఇటీవల ఎన్నికల్లో కొన్ని రాష్ట్రాల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పినప్పటికీ దేశ ప్రజలు సంఘటితంగా మతోన్మాదులను ప్రతిఘటించలేకపోవడం వల్ల దాని ప్రమాదం పొంచి ఉందన్నారు బీజేపీ అనుసరిస్తున్న విధానాలు ఓ వైపు సామాజిక న్యాయానికి విరోధిగా మరో వైపు కార్పొరేట్లకు అనుకూలంగా మారాయని చెప్పారు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే దళితులపైన దాడులతో పెరిగాయి అన్నారు చట్టాలు అమలు చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక దళిత ఎస్ఐ ఆత్మహత్య చేసుకునే దుస్థితి నెలకొని ఉందన్నారు దానిమ్మ చెట్టును ముట్టుకున్నాడని దళిత మైనర్ బాలుడిని కట్టేసి కొట్టే కులం పేరుతో దూషించిన సంఘటన మన రాష్ట్రంలో జరిగింది అన్నారు కుల దురహంకారహత్యలు పెట్రేగి పోతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం దళిత బంధువు ఇస్తే అది అవినీతిమయమైంది మేము అధికారం లేకుంటే 12 లక్షలతో అంబేద్కర్ బందు పెడతామని చెప్పిన వాగ్దానం ఎందుకు అమలు చేయడం లేదన్నారు ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని చెప్పారు రాష్ట్రంలో దళితుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పిలుపునిచ్చారు ఈ శిక్షణా తరగతులకు కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు ఉదయం పూట సమాజ పరిణామ క్రమం శాస్త్రీయ ఆలోచన అనే అంశంపై విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్ క్లాస్ బోధించారు సాయంత్రం రాజకీయ అర్థశాస్త్రం అనే అంశంపై ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి అబ్బాస్ క్లాస్ బోధించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మంద సంపత్ నందిపాటి మనోహర్ ఆరూరి కుమార్ దయ్యపు రాధాకృష్ణ టి సురేష్ కోట గోపి మస్కు ప్రకాష్ కరత్ పల్లేర్ల లలిత డి రామ్మూర్తి దుర్గం దినకర్ హనుమకొండ జిల్లా నాయకులు ఓరుగంటి సాంబయ్య దూడేపాక రాజేందర్, కావ్య శ్రీ కుమార్ రాజేందర్ రాంబాబు,రాంకీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పై జిల్లా స్థాయి సమావేశం



**తరంగాలు -హన్మకొండ**

సోమవారం ఉదయం హన్మకొండ కలెక్టరేట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, రైతులు, వ్యవసాయ, సహకార శాఖ, సంబధిత వారితో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండ సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలులతో కలిసి నిర్వహించారు,ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు,ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన రైతులు రైతు భరోసా పథకం గురించి మాట్లాడారు, కురవి మండలం, గ్రామంకు చెందిన రైతు మేక వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ, రైతు భరోసా పథకంలో భాగంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం కల్పించాలన్నారు, డోర్నకల్ కు చెందిన రైతు రాంరెడ్డి నాగేశ్వరరావు, రైతు భరోసా పథకం బాగుంటుందని ఈ కార్యక్రమంలో బోగస్ పట్టే దార్ పాస్బుక్కులను ఎరివేసి నూతనంగా పారదర్శకంగా పట్టేదార్ పాస్బుక్కులు ఇవ్వాలన్నారు,కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు, కంబాలపల్లి గ్రామంకు చెందిన రైతు వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో వ్యవసాయ కుటుంబం అందరికీ వర్తింపజేయాలని తన అభిప్రాయాన్ని తెలిపారు,ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన రైతుల యొక్క అభిప్రాయాన్ని విన్న మంత్రివర్గ, ఉప సంఘ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కార్యక్రమాలు నిర్వహించి రైతులందరి అభిప్రాయం సేకరించి చట్టసభల్లో, శాసనసభ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని రైతు భరోసాను అమలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు,

# ఓరుగల్లు లో అంగరంగ వైభవంగా జగన్నాథ శోభా రథయాత్ర



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ నగరంలో సోమవారం ఇస్కాన్ వరంగల్ రథయాత్ర 2024 లో భాగంగా శ్రీ జగన్నాథం రథయాత్ర వైభవంగా జరిగింది హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి వరంగల్ ములుగు రోడ్డు మీదుగా పోచమ్మ మైదాన్ వరకు సాగిన రథయాత్ర తిరిగి ములుగు రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ వరకు సాగింది. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు మహిళలు రథయాత్రలో పాల్గొని స్వామివారికి స్వాగతం పలికారు. అంతేకాకుండా శ్రీకృష్ణుని భజనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ ములుగు రోడ్డు వారు భక్తులకు 2500 మందికి అన్నదానం చేశారు. మార్గమధ్యంలో 2000 మందికి ప్రసాద కప్పులను అందించారు. అలాగే వాటర్ ప్యాకెట్లను కూడా అందించారు. అదేవిధంగా రథయాత్ర సమయంలో రోడ్లపై ఉన్న సుమారు పదివేల మందికి ప్రసాద ప్యాకెట్లను అందించారు. జీవిత సభ్యులందరికీ బాక్సులు వివిధ వర్గాల దాతలకు ప్రత్యేక బహుమతులను కూడా రథయాత్ర సాగుతున్నంతసేపు రోడ్లపై మహిళలు రంగురంగుల ముగ్గులు వేస్తూ శోభాయ మానం చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో జగన్నాథుని నూతన వస్త్రాలతో దర్శనం అలాగే చెప్పన్ భోగ నైవేద్యాలను సమర్పించారు.

# జులై 18న హన్మకొండ లో కుల గణన సాధన యాత్ర సభ

-కులగణన చేసే వరకు పోరు ఆపేది లేదు
-ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే కామారెడ్డి నుంచి
-కరీంనగర్ వరకు కులగణన సాధన యాత్ర
-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దమాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. హన్మకొండ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరీ రవి కృష్ణ గౌడ్ మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీలకు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతంకు బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీనిచ్చిందని, ఇచ్చిన హామీని ఎన్నికల్లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను ప్రభుత్వానికి గుర్తు చేయడానికి, ప్రభుత్వం పైన నిరంతరం ఒత్తిడి పెంచడానికి, బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల ఐకాస ఆధ్వర్యంలో సమగ్ర కులగణన సాధన యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ యాత్ర ఈనెల 14న కామారెడ్డి నుంచి ప్రారంభమై కరీంనగర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 రోజుల పాటు ఉంటుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18న హన్మకొండ హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో సమగ్ర కులగణన సాధన యాత్ర సభ ఉంటుందని, ఈ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ కులస్తులందరూ, కులాల కతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కులగణన సాధన యాత్ర సభలో అత్యధికంగా పాల్గొని, బీసీల ఐక్యతను చాటలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేల శోభరాణి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు కాసగాని అశోక్ గౌడ్, పంజాల మధు, డా. ఒడితల రాము, అరేగంటి నాగరాజు, కురిమిళ్ల శ్రీనివాస్ గౌడ్, మారగోని రవి, తంగళ్లపల్లి రమేష్, పెరుమాండ్ల అనిల్, రాధిక, ప్రమోద, కాశెట్టి రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డు

- 2024 అందుకున్న బ్లడ్ డోనర్,మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

తెలంగాణ సరస్వతి పరిషత్ హైదరాబాద్ లో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ - మంజుల ఆధ్వర్యంలో వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారికి గౌరవ డాక్టరేట్, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ , భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డ్స్ , నంది అవార్డ్స్ , నారీ అవార్డ్స్ - 2024 ఇవ్వడం జరిగింది. గత 19 సంవత్సరాలుగా రక్తదానం, అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛభారత్, కరోనా ( కోవిడ్ - 19) కష్టకాలంలో ప్లాస్మాదానం ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ( ఏ.ఆర్ ) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా , ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) కు స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ “ భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డు - 2024 “ కు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ - మంజుల చేతుల మీదుగా “ భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డు - 2024 “ ను అందుకోవడం చాలా ఆనందంగా ఉందని నాకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు , బంధుమిత్రులకు , నా యొక్క గురువులకు , రక్తదాతలకు , వరంగల్ పోలీస్ శాఖ వారికి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ, నాకు అవార్డు రావడానికి కృషి చేసిన లయన్ డాక్టర్ ఆకుల రమేష్ - మంజుల కు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

# మొక్కలే మానవాళికి జీవనాధారం

-జస్ట్ యూనియన్ బాలనగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్



**బాలానగర్ తరంగాలు**

నేటి మొక్కలే రేపటి భవిష్యత్తుకు జీవనాధారం అని జస్ట్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం బాలనగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ అభిప్రాయపడ్డారు. సోమవారం ఈమేరకు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. అధికారులతో కలిసి మొక్కలు నాటడం సంతోషంగా ఉందని జర్నలిస్టు లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మల్దే శ్రీశైలం తదితరులు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. తమ యూనినాధ్వరంలో అనేక సార్లు మొక్కలు నాటడం జరిగిందని, పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని లక్ష్మణ్ నాయక్ గుర్తు చేశారు.భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చెట్లు నాటే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, జర్నలిస్టులు శేఖర్ రెడ్డి, నవీన్ కుమార్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ

## ఉచిత ధ్యాన వైద్య యోగ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బి ఎల్ ఆర్





తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాల గూడ పట్టణంలోని ఎ ఆర్ సి గార్డెన్స్ నందు హార్ట్ ఫుల్ నెస్ సంస్థ మరియు శ్రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగ మహోత్సవం ఉచిత యోగా ధ్యాన శిక్షణ మరియు ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచితంగా యోగ, ధ్యాన శిక్షణ తో పాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారి సేవలు అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అలాగే యోగ మరియు ద్యానం క్రమం తప్పకుండా చేయడం ద్వారా శారీరకంగానే కాదు మానసికంగా కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని. కావున ప్రతిఒక్కరూ వారి దిన చర్యలో భాగంగా వీటిని సాధన చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మాదాసి వీరలక్ష్మి మృతి కుటుంబానికి తీరని లోటు

-మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం,పరామర్శ

-ప్రముఖ న్యాయవాది ఏబీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్



తరంగాలు/ఆత్మకూర్ :
నిరుపేద మృతుల కుటుంబాలకు అండగా ఉండి వారిని ఆర్థికంగా ఆదుకుంటామని ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్)వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ తెలిపారు. ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లికి చెందిన ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్పి) గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాసి రాజు తల్లి మాదాసి వీరలక్ష్మి ఇటీవలి కాలంలో అనారోగ్యంతో మృతి చెందింది.దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ ద్వారా విషయం తెలుసుకున్న కలకోటి మహేందర్ తో పాటు వర్తమాన కవి, రచయిత సత్య కలకోటి, బహుజన గాయకుడు గోల్కొండ బిక్షపతి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కలకోటి మహేందర్ మాట్లాడుతూ మాదాసి వీరలక్ష్మి చూపిన మహనీయుల బాటలో ఆమె కుమారుడు మాదాసి రాజు పయనిస్తూ దళిత శక్తి ప్రోగ్రాం, ధర్మసమాజ్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి గ్రామ శాఖ అధ్యక్షుడిగా,మండల నాయకుడిగా సమ సమాజం కోసం పాటుపడుతున్నాడని ఈ తరుణంలో ఆమె మరణించడం మాదాసి రాజుతో పాటు ఆమె కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆమె కుటుంబానికి దళిత,బహుజన, సామాజిక, ప్రజాసంఘాలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు మాదాసి శ్రీనివాస్, గిన్నారపు భాస్కర్,జినుక అశోక్,మాదాసి సుదర్శన్, మాదాసి నవీన్, గిన్నారపు ప్రమీల, గిన్నారపు సౌమ్య, మారెపల్లి జ్యోతి బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖన పోటీలలో ప్రతిభను కనబర్చిన నందివనపర్తి స్కూల్

-విద్యార్థిని మనీషా 9వ తరగతి



ఎల్ బి నగర్, తరంగాలు
ఎల్బీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి పోస్టర్ మేకింగ్ చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో యాచారం మండలం, నందివనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో చదువుచున్న విద్యార్థిని మనీష మొదటి బహుమతి సాధించి, నగదు రూపాయలు 500/- పారితోషకం పొందింది. ఈ కార్యక్రమం లో ఎల్ బి నగర్ పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ (రాజస ప్రధానోపాధ్యాయులు) అరుణ్ , ఎఎంఒ (అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీసర్) జయచంద్రారెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు ఇన్నపంజీ వెంకటేశం పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి

-పట్టాదార్ పాస్ పుస్తకం స్థానంలో పహణీ లపై రుణాలు వర్తింపజేయాలి

-2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రుణమాఫీ చేయాలి

-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా మధిర:-
రైతు రుణమాఫీ లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతు కుటుంబం గుర్తింపు కి ఆహార భద్రత కార్డు క్రైటీరియాగా తీసుకోవటం సరైంది కాదని వెంటనే నిబంధన తొలగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.సోమవారం మధిర లో జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీ కి అర్హత కోల్పోతారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాసుపుస్తకాలు కంటే ముందు చేతి రాత పహణినకల, మీ పహణి ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నా రైతు కుటుంబాల వారసులకి ధరణి పాస్ పుస్తకాలు మంజూరు కాక పెండింగ్లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదని అన్నారు ,2014 సంవత్సరం నుంచి కేసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారు అని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి అని డిమాండ్ చేశారు ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరూ రుణమాఫీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు పాపినేని రామ నర్సయ్య, మందా సైదులు జిల్లా కమిటీ నాయకులు ఎస్ కె మీరా,మద్దినేని బసవయ్య, ఓట్ల శంకర్రావు దీవ్వేల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల కు చట్టబద్ధత కల్పించాలి

-తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ డిమాండ్



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
సోమవారం తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సమావేశం వరంగల్ నగరం అడ్డకుంట రైతు సంఘ భవనంలో సోమరి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంఘ నిర్మాణ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూప్రత్యక్షంగాను పరోక్షంగాను నేటికీ 75% మందికి ఉపాధినిస్తున్న మన వ్యవసాయం సంక్షేమంలోకి నెట్టివేయబడుతుంది మారుతున్న సాంకేతిక నాగరిక విలువలకు తగిన విధంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా నిర్మానితంగా పనిచేయడంలో చిత్తశుద్ధిని చూపలేక పోయిన కారణంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా నష్టాల లోనే మూతపడ్డాయి లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులు నిరుద్యోగులుగా మారిపోయారు ప్రభుత్వాలు రైతాంగానికి అరకొర సదుపాయాలు పేరుతో నగదు సహాయాలను అందిస్తూ రైతాంగం వ్యవసాయాన్ని నెట్టు కు వచ్చేలా చూస్తున్నారు కానీ శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వాలు ఆలోచించకపోవడం దురదృష్టకరమని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు సోమీడి శ్రీనివాస్ ఈ సందర్భంగా అన్నారుజిల్లా కమిటీ ఈ కింది డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని లాభచాటుగా మార్చాలని చిత్తశుద్ధి ఉంటే ఈ కింది డిమాండ్లను వెంటనే అమలు చేయాలని మద్దతు ధరను చట్టబద్ధత చేయాలి వ్యవసాయ రంగానికి జాతీయ ఉపాధి హామీ పథకం వర్తింప చేయాలి రైతుల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి, మద్దతు ధర వ్యవస్థను రద్దు చేయాలి వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారికి ఉచిత విద్య వైద్యం అందించాలి ప్రభుత్వం గ్యారంటీతో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు 75% సబ్సిడీతో ప్రభుత్వమే అందించాలి పై డిమాండ్లు అమలు కొరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంఘ ఆధ్వర్యంలో గ్రామ మండల కమిటీలను నియమించుకోవాలని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ పై డిమాండ్లు అమల వరకు పోరాటం కొనసాగించాలని కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించుకోవడం జరిగినది ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వదల రాజయ్య కోశాధికారి సెల్ల రవీందర్ ఉపాధ్యక్షుడు అంశాల్ రెడ్డి కమిటీ సభ్యులు బరపటి రవీందర్ సోమిరెడ్డి సాంబయ్య పేరయ్య బుల్లయ్య రాజమౌళి పైడి జెండా అంబయ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ లో యాంటి నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు

-డ్రగ్స్? సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు

-ఎన్ఫోర్స్మెంట్, డీ అడిక్షన్, ప్రి వెన్షన్ పైనా ప్రధాన దృష్టి

-పోలీస్ కమిషనర్ సునీల్ దత్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
కమిషనరేట్ లో యాంటి నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. డ్రగ్స్? సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయనున్నారు.డ్రగ్స్? సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోమాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణపై ఈ బృందాలు నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. ప్రధానంగా ఎన్ఫోర్స్మెంట్, డీ అడిక్షన్, ప్రి వెన్షన్ పైనా ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీస్ శాఖ యాంటి నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేసి సమాచారం వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. మాధకద్రవ్యాల క్రయ విక్రయాల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం వాట్సప్ ద్వారా కాని సెల్ ఫోన్ ద్వారా ఫిర్యాదులు, సమాచారం అందజేసేందుకు అందుబాటులో వుండే యాంటీ డ్రగ్ కంట్రోల్ విభాగం 8712659123 సెల్ ఫోన్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందజేసిన వారి వివరాలకు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. అటు గంజాయి వాడుతున్న వారిని సైతం గుర్తించి వైద్య సదుపాయం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్ నుంచి రోడ్డు మార్గాల ద్వారా మత్తు పదార్థాలు రవాణా జరుగకుండా తనిఖీలు పటిష్ఠం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యతోనే సమాజంలో సమగ్ర అభివృద్ధి










## - ఎంపీ డా. కడియం కావ్య

**తరంగాలు/ధర్మసాగర్ :** విద్యతోనే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యమానికి ఎంపీ డా.కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లక్ష రూపాయల విలువ గల నోట్ బుక్స్, హెల్త్ కిట్స్ విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజం నుంచి ఏం లబ్ధి పొందమో దానిలో నుంచి ఎంతో కొంత తిరిగి మళ్లీ సమాజానికి ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. కడియం ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు వారి పై చదువుల కోసం చేయూతను అందిస్తూ, మరికొంతమంది మానసిక వికలాంగులకు, అనాధ పిల్లలకు కూడా కడియం ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు.టాలెంట్ అనేది ఎవరి సొంతం కాదని కష్ట పడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రుల మాట విని క్రమశిక్షణతో మెలగాలన్నారు.మహిళ లకు మంచి ఆరోగ్యం,విద్యను అందితేనే మంచి సమాజంగా గుర్తింపు లభిస్తుందని అన్నారు. సమాజంలో సగం ఉన్న స్త్రీలు సామాజిక, ఆర్థిక, అభివృద్ధి చెందడానికి వారి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలుంటే వైద్యులతో చికిత్స చేయించుకోవాలని మొహమాటం అవసరం లేదన్నారు. విద్యార్థి దశలో బాలికలు వారి శారీరక ఎదుగుదల కూడా ప్రాధాన్యత కలిగి ఉంటుందన్నారు. దీనికి తగిన పోషకాహారం తీసుకోవాలన్నారు. మంచి ఆరోగ్యంతోనే మచిగా చదువుతామన్నారు. తద్వారా జీవితంలో ఉన్నతస్థానంలో ఉంటామని చెప్పారు.ఎంపీ నిధుల నుండి ధర్మసాగర్ కళాశాల కోసం కచ్చితంగా నిధులు కేటాయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమెరికా ప్రవాస భారతీయ విద్యార్థులు అదిత్రి ,కార్తీక్ లు విద్యార్థులకు అవగాహన తరగతులను నిర్వహించారు.సమాజానికి తిరిగి చెల్లించు వెలుగులో మాతృ భూమి పై మమకారంతో గ్రామీణ పాఠశాలల కళాశాల విద్యార్థులకు కెరీర్ పరంగా పలు అంశాల పై అవగాహన కల్పించిన అదిత్రి కార్తీక్ లను ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య సత్కరించారు.ఈ కార్యక్రమంలో యన్ యస్ యస్ అధికారి జ్యోతి ,అధ్యాపకులు కనకయ్య, కరుణాకర్, గణేష్, రాములు, వెంకట్, అజం బాబురావు, ఉపాధ్యాయులు తులసి, సరస్వతి , కళాశాల ,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులు ఇదేనా ప్రజా పాలన

## -తెలంగాణ ఉద్యమకారుడు జన్నె యుగేందర్




**తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి** నిరుద్యోగుల చలో సెక్రటేరియట్ ముట్టడిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ చిట్యాల మండల మాజీ యూత్ అధ్యక్షులు జన్నె యుగేందర్, బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, బీజేవైఎమ్ జిల్లా నాయకులు గొర్రె శశీ కుమార్, ఏ బి ఎస్ ఎఫ్ నాయకులు గోల్కొండ సురేష్, బీజేవైఎం యువమోర్చా మండల నాయకులు జానర్ల కుమార్ లను చిట్యాల మండల పోలీసులు అర్ధ రాత్రి రెండు గంటలకే అరెస్టు చేసి తమ కస్టడి లో ఉంచుకోవడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల కాలం లోనే తెలంగాణ ఉద్యమకారులను, నిరుద్యోగులను,యువజన, విద్యార్థి నాయకులకు భయపడి అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఉద్యోగాలకై ఆమరణ దీక్ష చేస్తున్న ఉస్మానియా విద్యార్థి నాయకుడు మోతిలాల్ పైన మరియు నిరుద్యోగులపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ఇంతటి దుర్మార్గమైన చర్య ఎక్కడ కూడా లేదని ఆరు నెలల కాలంలోనే ఉద్యమ నాయకులకు,విద్యార్థులకు భయపడితే రాబోయే ఐదేళ్లు రాష్ట్రాన్ని ఎలా పాలిస్తారని అడుగుతా ఉన్నాం డీఎస్సీ ఉద్యోగాలు పెంచాలని నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై శాంతియుతంగా అడుగుతుంటే అక్రమ అరెస్టులు చేయడం విలేకరుల పైన దాడులు చేయడం ఇదేనా ప్రజాపాన అని అడుగుతున్నాం తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డీఎస్సీ ఉద్యోగాలు పెంచాలని గ్రూప్1,2,3,4, ఉద్యోగాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం.ఇలా తెలంగాణ ఉద్యమకారులను, నిరుద్యోగులను, ప్రతిపక్ష యువజన, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు అతి త్వరలోనే మీ పాలన తెలంగాణ ఉద్యమకారులు,నిరుద్యోగులు,యువజన,విద్యార్థుల చేతుల్లోనే అంతమవుతుంది ఇప్పటికైనా అక్రమ అరెస్టులను నిలిపివేసి ప్రజా పాలన చేయాలని తెలియజేస్తున్నాం

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వెను వెంటనే దరఖాస్తులను పరిష్కరించాలని అది కారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశం మదిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. స్వయంగా ఒక్కొక్కరీ దరఖాస్తులను పరిశీలించి అప్పటికప్పుడే అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికా రులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్ లో పెట్టవద్దని, వార వారం ఫిర్యాదులు పరిష్కరించి. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు.తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో నివసిస్తున్న గోపోజు సురేష్ వికలాంగుల కోటా కుటుంబ పోషన, జీవనోపాధి కొరకు కిరాణం షాపు పెట్టుకోవడం కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోరుతూ కలెక్టర్ కు వినతి సమర్పించారు. అదేవిధంగా గాదెగాని సునీత వికలాంగురాలు ఉపాధికోసం కిరాణ షాపుకు అనుమతికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు అందించారు. అట్టి వినతులను ఎస్సీ కార్పోరేషన్ అధికారులకు పంపడం జరిగింది. కొణిజర్ల మండలం గద్దలగూడెం తమ్మినేని సీతారాములు 2022-23 ఉపసర్పంచ్ గా ఉన్న కాలంలో చేసిన పనులకు స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు ఇప్పించమని సమర్పించిన దరఖాస్తుకు సంబంధిత పంచాయతీరాజ్ అధికారులకు పంపడం జరిగింది. బోనకల్లు మండలం ఆళ్ళపాడు రెవిన్యూ గ్రామ సర్వే నెం. 338, 339 చేబ్రోలు రాజగోపాలం, చేబ్రోలు కృష్ణయ్యలకు వారసత్వంగా సంక్రమించిన భూమిని ప్రభుత్వ రికార్డు లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకములు ఇప్పించవలసిందిగా కోరుతూ వినితి సమర్పించారు. అలాగే బోనకల్లు మండలం పెద్దబీరవల్లి రెవెన్యూ రికార్డు లో ఉన్న సర్వే నెం. 90/అ/1 లో ఉన్న 29 కుంటల భూమి తగాదాలను పరిష్కారించాలని సాధం శ్రీనివాసరావు కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఇట్టి వినతులను సంబంధింత రెవెన్యూ అధికారులకు పంపడం జరిగింది.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు భద్రు నాయక్ జన్మదిన వేడుకలు

## -కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి





**బాలానగర్ తరంగాలు** బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్రు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేరళ్లపల్లి గ్రామస్తుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగినట్లు తెలిపారు. తన జన్మదిన వేడుకల సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి భద్రు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడే నేత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

## -కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరళ్లపల్లి సుధాకర్ గౌడ్

## -మంత్రులకు, ఎమ్మెల్యేలకు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్



**బాలానగర్ తరంగాలు** బాలనగర్ మండల కేంద్రం నుండి గంగాపురం గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి తదితరులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్లపల్లి సుధాకర్ గౌడ్ ఘన స్వాగతం పలికినట్లు తెలిపారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి కి శాలువా కప్పి సన్మానించడం జరిగిందని అన్నారు. పాదయాత్రలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రజల చిరకాల కోరికను నెరవేర్చుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. జడ్చర్ల అభివృద్ధి పదార్థగా నిలుస్తున్న అనిరుద్ రెడ్డికి సుధాకర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో బాలనగర్ మండలంతో పాటు జడ్చర్ల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న అన్ని ఆశ భావం వ్యక్తం చేశారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**